ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కు శుభాకాంక్షల వెల్లువ

దాసోజుకు శాలువా కప్పి అభినందనలు తెలుపుతున్న కార్పొరేటర్ కంది శైలజ

ఉస్మానియా యూనివర్సిటీ: ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన దాసోజు శ్రవణ్ కుమార్ కు బీఆర్ఎస్ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపాయి. పదవీ స్వీకారం చేసిన అనంతరం శాసనమండలిలో ఆయనను బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆలకుంట హరి, బౌద్ధ నగర్ కార్పొరేటర్ కంది శైలజ తదితరులు అభినందించారు.

ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆలకుంట హరి

ఎమ్మెల్సీకి అభినందనలు

ముషీరాబాద్, ఏప్రిల్ 16: ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రావణ్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు సిరిగిరి శ్యామ్, తదితరులు

దాసోజు శ్రావణ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

సభకు ధూంధాంగా తరలిరావాలి

● బీఆర్ఎస్ నాయకుల పిలుపు

బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ జయప్రదం కోసం ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థి నాయకులు

పద్మారావునగర్‌లో జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 16: ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి ధూంధాంగా తరలిరావాలని పద్మారావునగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం పద్మారావునగర్ లోని ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ తన పదవికి రాజీనామా చేసి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. 25 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా సభ నిర్వహించనున్నారని అన్నారు. 16 నెలల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో పూర్తిగా విఫలమైందని అన్నారు. డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు అధ్యక్షత వహించిన సభలో నాయకులు ఏసురి మహేష్, పుష్పంత్‌రెడ్డి, మహేందర్, మిట్టపల్లి జగ్గయ్య, రమణ, శ్రీకాంత్‌రెడ్డి, అనిత, నాగలక్ష్మి, షాహిద్, తదితరులు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి

ఉస్మానియా యూనివర్సిటీ: బీఆర్ఎస్ ఊపిరి పోసుకొని 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య పిలుపునిచ్చారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. జంగయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల కలను నెరవేర్చిందని, అధినేత కేసీఆర్ పాలనలో సంక్షేమం, అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. సభకు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వినోద్, నాగరాజ్, రమేష్, మల్లేష్, వెంకట్, మురళి, ప్రశాంత్, యుగేందర్, శ్రీకాంత్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో చికిత్స చేయించుకోవాలి

మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బేగంపేట్, ఏప్రిల్ 16: అనారోగ్యానికి గురైతే సకాలంలో వైద్యం చేయించుకోవాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.లక్ష 75 వేల మంజూరు పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. రాంగోపాల్ పేట డివిజన్ సి లైన్ దర్గా బస్తీకి చెందిన భాగ్యలక్ష్మి చికిత్స కోసం రాంగోపాల్ పేట మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ సహకారంతో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేశారు. బేగంపేట డివిజన్ పాటిగడ్డకు చెందిన సాజిదా బేగం చికిత్స కోసం రూ.75 వేలు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే చొరవతో మంజూరైన పత్రాలను ఆయా కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ, రాంగోపాల్ పేట డివిజన్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, బేగంపేట పార్టీ నాయకులు టి.శ్రీహరి, ఆరీఫ్, నాయకులు జనార్దన్, నర్సింగరావు, విట్టల్, శివ కుమార్, చందు, రాజు తదితరులు ఉన్నారు.

ఎల్ఓసీ చెక్కుల అందజేత

చిక్కడపల్లి: ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలో అర్హులైన అందరికీ సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్వోసీ ద్వారా మంజూరైన చెక్కులను అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బాగ్లింగంపల్లి అచ్చయ్యనగర్‌కు చెందిన రామకృష్ణకు లక్ష ఎల్ఓసీ చెక్కును బుధవారం ఎమ్మెల్యే అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసిలు ఎంతగానో దోహద పడుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు నితిన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారునికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

అవార్డు గ్రహీతలకు సన్మానం

అవార్డు గ్రహీతలతో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 16 : దళిత రత్న అవార్డు గ్రహీతలను సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. ఈ నెల 14 న డాక్టర్ బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ డివిజన్ కు చెందిన 9 మంది దళిత రత్న అవార్డులను అందుకున్నారు. బుధవారం అవార్డు గ్రహీతలు వెస్ట్ మారేడ్ పల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు ఎర్ర విజయ్‌శంకర్, బండారి శివకుమార్, రవి కుమార్, కె.సత్యనారాయణ, టి.శ్రీకాంత్, కె.సుదర్శన్, కె.దినేష్, నాగరాజ్, ఈ.గోపాల్ తదితరులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్ బాబు, నాయకులు లక్ష్మీపతి, కుర్మ మహేందర్, రాపాక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ పూర్తి.. సర్టిఫికెట్లు అందజేత

అమీర్‌పేట్ , ఏప్రిల్ 16: కమ్మ సంఘం అమీర్‌పేట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రొఫెషనల్ స్టడీస్ ద్వారా కంప్యూటర్ బేసిక్ కోర్సుల్లో 60 రోజులుగా ఉచిత శిక్షణ తీసుకుంటున్న బ్యాచ్ అభ్యర్థులకు మంగళవారం సంస్థ ఆవరణలో జరిగిన ఓ కార్యక్రమంలో సర్టిఫికెట్ల ప్రదానం జరిగింది. అమీర్‌పేట్ కమ్మ సంఘం హాలులో జరిగిన కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మేకా రామకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి శిక్షణ పూర్తి చేసుకున్న 65 మంది అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ కులాలకు అతీతంగా అందరికీ ఉచితంగా కంప్యూటర్స్ బేసిక్స్‌లో సంఘం తరపున శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకుని సర్టిఫికెట్లు అందుకున్న వారిలో విద్యార్థులు, వయోధికులు, గృహిణులున్నారని తెలిపారు. బుధవారంతో ప్రస్తుత బ్యాచ్ శిక్షణ ముగిసిందని, తదుపరి బ్యాచ్ అభ్యర్థుల ఎంపికకు ఇంటర్వ్యూలు ఏప్రిల్ 21, 22 తేదీల్లో ఉదయం 10 గంటలకు అమీర్‌పేట్ కమ్మ సంఘం కార్యాలయంలో జరుగుతాయని తలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 23 నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. అభ్యర్థులకు వయో పరిమితి లేదని, 10వ తరగతి ఉత్తీర్ణత సరిపోతుందని, మరిన్ని వివరాలకు 98495 66945, 91776 61161లలో సంప్రదించాలని కోరారు.

శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేసిన ప్రతినిధులు

బీఈ ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ బీఈ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్ కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (సీబీసీఎస్) ఏఐసీటీఈ కోర్సులు, బీఈ (నాన్ సీబీసీఎస్) కోర్సుల సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను సంబంధిత కళాశాల నుంచి రెండు వారాల తర్వాత పొందవచ్చు అని చెప్పారు. ఈ రీవాల్యుయేషన్ కు ఒక్కో పేపర్కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 26లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ. 200 అపరాధ రుసుముతో ఈ నెల 28వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పరీక్ష జవాబు పత్రాల నకలు పొందగోరేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 28వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని సూచించారు.

చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

బొల్లారం, ఏప్రిల్ 16: న్యూబోయిన్పల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఎండాకాలం నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. మానవసేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌బాబు, అరుణ్‌యాదవ్, శ్రీకాంత్, సరిత, బద్రినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సన్మానం

పదోన్నతి పొందిన ట్రాఫిక్ సిబ్బందిని సన్మానిస్తున్న ఏసీపీ శంకర్ రాజు, సీఐ మధుబాబు

బొల్లారం, ఏప్రిల్ 16: తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించిన సిబ్బంది పదోన్నతి పొంది హైదరాబాద్ నుంచి సైబరాబాద్‌కు బదిలీ అయిన నేపథ్యంలో బుధవారం ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, సీఐ మధుబాబు వారిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఉద్యోగమే పరమావధిగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ డేవిడ్ రాజు, పవన్ ప్రసాద్, తిరుపతి, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఆకట్టుకున్న శ్రీకృష్ణ రాయబారం

నాటకోత్సవంలో పాల్గొన్న విశ్రాంత న్యాయమూర్తి నాగమారుతిశర్మ

ముషీరాబాద్, ఏప్రిల్ 16: కల్పన కళానికేతన్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో నిర్వహించిన శ్రీకృష్ణ రాయబారం పద్య నాటకం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి నాగమారుతి శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొని కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంకే రాము, శ్రీనివాసరావు, అయోధ్య రామయ్య, వేదవ్యాస వెంకటేష్, దొంతి జంగయ్య గౌడ్, శ్రీనివాస్, ఏం భాస్కర్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ.శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్), ఎంబీఏ (టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్) కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. జవాబు పత్రాల నకలు పొం దేందుకు ఒక్కో పేపరు రూ.1,000 చొప్పు న చెల్లించి ఈ నెల 24లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫలితాలపై చాలెంజ్ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ. 10వేల చొప్పున చెల్లించి వచ్చే నెల 12 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.

వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరా రు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ.శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పీఎస్‌వైడి క్లినికల్ సైకాలజీ రెండు, మూడో ఏడాది రెగ్యులర్, బ్యాక్‌లాగ్, ఎంఫిల్ ఇన్ క్లినికల్ సైకాలజీ సెకండ్ పార్ట్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 22 నుంచి నిర్వహిస్తారు.

డిగ్రీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల వన్‌టైం చాన్స్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ.శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ కోర్సుల అన్ని సెమిస్టర్ల వన్‌టైం చాన్స్ పరీక్ష ఫీజును మే 19వరకు చెల్లించవచ్చని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 29 వరకు చెల్లించవచ్చన్నారు. 2016-17 విద్యాసంవత్సరంతో పాటు ఆ తరువాత డిగ్రీ కోర్సుల్లో చేరిన వారు ఈ పరీక్షలకు హాజరయ్యేందుకు అర్హులన్నారు. సాధారణ పరీక్ష ఫీజుతో పాటు ఒక్కో పేపర్ కు రూ.2,000 చొప్పున అపరాధ రుసుము చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పరీక్షలను జూన్ నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania. ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

అజంజాహి కార్మికులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో పాల్గొన్న పలు సంఘాల నాయకులు

కవాడిగూడ, ఏప్రిల్ 16: సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అజంజాహి మిల్లులో (ఎంవీఆర్ఎస్) రిటైర్డ్ అయిన 318 మందికి మిల్లు స్థలంలో రెండు వందల గజాల ఇండ్ల స్థలాలను కేయాలయించి కోర్టు తీర్పును అమలు చేయాలని సీపీఐ, సీపీఐఎంఎల్, పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ, సీపీఐఎంఎల్, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ అజంజాహి మిల్లు స్థలంలో రెండు వందల గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం నగరంలోని ఇందిరాపార్కు వద్ద రిటైర్డ్ కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సంబశివరావు, అజంజాహి మిల్లు ఎంవీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆరెళ్లకృష్ణ, సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్‌తో పాటు పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. అజంజాహి మిల్లులో రిటైర్డ్ అయిన 318 మంది కార్మికులకు మిల్లు స్థలంలో రెండు వందల గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం స్థలాన్ని కేటాయించాలన్నారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం సుప్రీంకోర్టు తీర్పును అమలు జరపాలన్నారు. అజంజాహి మిల్లు వర్కర్స్ భవనం కూల్చివేసిన యాజమానిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

బాలలపై వేధింపులు అరికట్టాలి

ర్యాలీని ప్రారంభిస్తున్న నార్త్ జోన్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ సి.అశోక్

మారేడ్ పల్లి, ఏప్రిల్ 16: లైంగిక దాడులను రక్షించే బాధ్యత సమాజంలో ప్రతి పౌరుని బాధ్యత అని నార్త్‌జోన్ డీసీపీ డాక్టర్ సి.అశోక్ అన్నారు. అప్స స్వచ్ఛంద సంస్థ, యూనిసెఫ్ సహకారంతో అంతర్జాతీయ బాయ్స్ బ్లూ అంబ్రెల్లా 100 బాలలతో ర్యాలీని జేబీఎస్ పార్క్ నుంచి బుధవారం ప్రారంభించారు. డీసీపీ మాట్లాడుతూ బాలలపై 52 శాతం లైంగిక, మానసిక, శారీరక దాడులు జరుగుతున్నాయని అన్నారు. వీటిని అరికట్టేందుకు ప్రజల తోడ్పాటు అవసరమని అన్నారు. యూనిసెఫ్, అప్స, ఆశ్రిత ప్రతినిధులు మాట్లాడారు. కార్యక్రమంలో మారేడ్‌పల్లి ఇన్స్పెక్టర్ నోముల వెంకటేష్, యూనిసెఫ్ ప్రతినిధి డేవిడ్‌రాజ్, అప్స కోఆర్డినేటర్ బస్వారాజ్, రమేష్, ఆశ్రిత సెక్రటరీ నాగరాజ్, డీసీపీఓ శ్రీనివాస్, విజయభాస్కర్ పాల్గొన్నారు.

స్లాట్ విధానం రద్దు చేయాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ 16: ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కోసం ఇటీవలే తీసుకొచ్చిన స్లాట్ విధానాన్ని రద్దు చేయాలని డాక్యుమెంట్ రైటర్స్ డిమాండ్ చేశారు. తెలంగాణ డాక్యుమెంట్ రైటర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అశోక్‌నగర్‌లోని చిక్కడపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద నల్ల కండువాలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. డాక్యుమెంట్ రైటర్స్ శ్రీనివాస్, గిరిబాబు మాట్లాడుతూ స్లాట్ విధానం వల్ల రానున్న రోజుల్లో డాక్యుమెంట్ రైటర్స్ జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్లాట్ విధానం వల్ల వినియోగదారులకు కూడా అంతగా ఉపయోగం లేదని వారు పేర్కొన్నారు. పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. స్లాట్ విధానాన్ని రద్దు చేసేంతవరకు తమ పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ ఈశ్వర్, అశోక్, లైక్, అతిఫ్, కార్తీక్, బ్రహ్మం పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థిని అదృశ్యం

భాను (ఫైల్)

అడ్డగుట్ట, ఏప్రిల్ 16: ఇంటి నుంచి వెళ్లిన విద్యార్థిని అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం చిలకలగూడ దూద్‌బావికి చెందిన భాను(20) పద్మారావునగర్ లోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో చదువుతోంది. ఈ నెల 15న కాలేజీలో పరీక్ష రాసేందుకు వెళ్లిన భాను సాయంత్రమైన తిరిగి ఇంటికి రాలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధువుల, స్నేహితుల ఇళ్లల్లో వాకబు చేశారు. ఫలితం లేకపోవడంతో చేసేదేమి లేక చిలకలగూడ పోలీసులకు తల్లి తారాబాయి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'మోటర్లు పెడితే.. కనెక్షన్ కట్ చేస్తాం'

ముషీరాబాద్, ఏప్రిల్ 16: నల్లాలకు విద్యుత్ మోటార్ల ఏర్పాటుకు అడ్డుకట్ట వేయడానికి జలమండలి స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. బస్తీలు, కాలనీలో అధికారులు పర్యటించారు. నల్లాలకు విద్యుత్ మోటర్లు పెట్టకూడదని అవగాహన కల్పిస్తున్నారు. తొలిదశలో అవగాహన, హెచ్చరికలు చేయడం, ఆ తర్వాత కనెక్షన్ కట్ చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. నారాయణగూడ జలమండలి సీఎం రామకృష్ణ, డీజీఎం మోహన్‌రాజ్ ఆధ్వర్యంలో బుధవారం రాంనగర్ డివిజన్ రిసాలలో పర్యటించిన అధికారులు 30 ఇళ్లను తనిఖీ చేశారు. పలువురు విద్యుత్ మోటార్లు వినియోగిస్తున్నట్లు తేలడంతో వారికి అవగాహన కల్పించారు. డివిజన్ పరిధిలో 75 వేల కమర్షియల్, డొమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయి. స్పెషల్ డ్రైవ్ లో ప్రధానంగా హాస్టళ్లు, హోటల్స్, అపార్ట్మెంట్ల తనిఖీలు చేపట్టినట్లు జీఎం రామకృష్ణ తెలిపారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని, ప్రజలు అర్థం చేసుకొని నల్లాలకు విద్యుత్ మోటార్ల వాడకం నిలిపివేయాలని సూచించారు. పొరుగువారికి మంచినీరు అందాలంటే నల్లాలకు విద్యుత్తు మోటర్లు వినియోగించరాదని సూచించారు.

అర్థశాస్త్రంలో రాజేశ్వర్‌కు డాక్టరేట్

మౌల్కర్ రాజేశ్వర్

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగంలో మౌల్కర్ రాజేశ్వర్ డాక్టరేట్ సాధించారు. సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) డైరెక్టర్ ప్రొఫెసర్ ఇ.రేవతి, ప్రొఫెసర్ సురేష్‌రెడ్డి సంయుక్త పర్యవేక్షణలో 'ఎకనామిక్ అనాలసిస్ ఆఫ్ ఫార్మ్-లెవెల్ అడాప్టేషన్ టు క్లైమేట్ చేంజ్ ఇన్ డ్రైలాండ్ ఆగ్రో-ఎకోసిస్టం ఎ స్టడీ ఇన్ తెలంగాణ స్టేట్' అంశంపై పరిశోధన పూర్తి చేసి రాజేశ్వర్ సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఆయనకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. తన పరిశోధన క్రమంలో రాజేశ్వర్ రూపొందించిన పలు పరిశోధనా పత్రాలు వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లలో ప్రచురితమయ్యాయి. ఆయన గతంలో ఐఐటీ హైదరాబాద్, సెంట్రల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, ఇంటర్నేషనల్ లైవ్ స్టాక్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, బ్యాంకర్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, సెస్ తదితర సంస్థలలో పనిచేశారు. ఈ సందర్భంగా ఆయనను సెస్ అధ్యాపకులు, పరిశోధకులు అభినందించారు.

నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉద్యోగ అవకాశం

అడ్డగుట్ట, ఏప్రిల్ 16: అప్స టెక్ మహేంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు నాలుగు నెలల పాటు శిక్షణను అందిస్తున్నట్లు హబ్సిగూడ సెంటర్ సమన్వయకర్త పురుషోత్తం గోపి బుధవారం ప్రకటనలో తెలియజేశారు. 20-27 ఏళ్ల వయసు గల బీఎస్సీ, ఎమ్మెల్సీ, బీఫార్మ, ఎంఫార్మా, బీకామ్, ఎంకామ్ విభాగాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినులకు మెడికల్ కోడింగ్ లో (మెడికల్ టెర్మినాలజీ, హ్యూమన్ అనాటమీ, పిసియాలజీ, ఐసీడీ-10 సీపీటీ, హెచ్ సీపీటీ, ఆర్సీఎం) బిల్లింగ్ టెర్మినాలజీ, ఎమ్మెస్ ఆఫీస్, స్పోకెన్ ఇంగ్లిష్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, ఇంగ్లిష్ టైపింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్‌లో శిక్షణను అందించి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు 915499 0132, 91549 90131, 91549 90130 నంబర్లకు సంప